Converted by Total Image Converter - (no stamps are applied by registered version)

## రోజుకు కేవలం 1 రూపాయితో హాస్పటల్ బిల్స్ నుంచి విముక్తి పొందండి.

# మెడిక్లెయిమ్ బీమా పాలసీ

ప్రస్తుత స్పీడు యుగంలో బిజీలైఫ్, నానాటికీ పెరుగుతున్న ఒత్తిళ్ళు, కాలుష్యం, మితిమీరిన ట్రాఫిక్ మనిషి ఆరోగ్యాన్ని కుంగదీస్తున్నాయి. మనలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో వైద్యుని సంప్రదించవలసి రావటం, చికిత్స తీసుకోవడం సాధారణమైన అనుభవమే. ఇంతటి అనిశ్చితి పరిస్థితులలోనూ ఆర్థికంగా ధీమాగా ఉండాలంటే ఆరోగ్యబీమా తప్పనిసరి. ఈ పాలసీ లోని కొన్ని ముఖ్యాంశాలు క్లుప్తంగా ఇస్తున్నాము.

**అర్హులెవరు :**

★ అయిదేళ్ల నుంచి 80 ఏళ్లలోపు ఉన్న వ్యక్తులందరూ

★ మూడు నెలల నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు వారి తల్లితండ్రులలో ఎవరో ఒకరితోపాటు బీమా తీసుకోవాల్సి ఉంటుంది.

**బీమా రక్షణ ఎవరికి లభిస్తుంది ?**

నిర్ధారిత వ్యాధులు, అనారోగ్యం, ప్రమాదాల సందర్భంగా చేసే చికిత్సకు ఈ పాలసీ వర్తిస్తుంది.

**పరిహారం ఏమిటి ?**

★ ఆసుపత్రిలో చెల్లించిన వాస్తవ చికిత్సా వ్యయం, డాక్టర్, సర్జన్, మెడికల్ ప్రాక్టీషనర్, కన్సల్టెంట్ చెల్లించిన ఫీజు, మందులు, వైద్య పరీక్షకు ఉపయోగించే మందులు, రక్తం, అనస్తీషియా ,ఆక్సిజన్ రేడియోథెరఫీ, కీమోథెరఫి, పేస్‌మేకర్, కృత్రిమ అవయవాలకు అయ్యే ఖర్చు, ఆసుపత్రిలో రూమ్‌రెంట్, నర్సింగ్ ఫీజు, వైద్యపరీక్షలకయ్యే వ్యయం మొదలగునవి.

★ ఆసుపత్రిలో చేరేముందు 30 రోజులలోపు రోగ నిర్ధారిత పరీక్షలు, మందులు మొదలగు వాటికయ్యే ఖర్చు, ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయిన తర్వాత 60 రోజుల వరకు అయ్యే మందుల ఖర్చులను కూడా పరిమితులకు లోబడి పాలసీ ద్వారా తిరిగి పొందవచ్చు.

**వైద్యపరీక్ష అవసరమా ?**

40 ఏళ్ల లోపు వయస్సున్న వారికి ప్రత్యేక పరిస్థితులలో తప్ప వైద్యపరీక్ష అవసరం లేదు. 40 ఏళ్లకు మించితే యూరిన్ స్ట్రిప్‌టెస్ట్, బి.పి., బ్లడ్ షుగర్, ఇ.సి.జి, రిపోర్టులను జతచేయాలి.

**బోనస్**

క్రమంతప్పకుండా పాలసీ తీసుకుంటూ పరిహారం క్లెయిం చేయని ప్రతి సంవత్సరానికి పాలసీ మొత్తాన్ని 5% చొప్పన ఉచితంగా (ప్రీమియం పెంపుదల లేకుండా) పెంచడం జరుగుతుంది. ఈ పెంపుదల 50% వరకు వెళ్లే అవకాశం ఉంది.

Converted by Total Image Converter - (no stamps are applied by registered version)

నాలుగు సం॥లు వరుసగా క్లెయిం లేకపోతే సగటు బీమా మొత్తంలో 1% వరకూ ఆరోగ్య తనిఖీ ఖర్చును కంపెనీ భరిస్తుంది.

**పన్నులాభం :**

ఈ పాలసీ కొరకు చెక్కు లేదా డ్రాఫ్టు ద్వారా చెల్లించే ప్రీమియంకు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80డి ప్రకారం పన్ను మినహాయింపు (10,000/- రు. వరకూ) లభిస్తుంది. సీనియర్ సిటిజన్‌లకు 15,000/- వరకు మినహాయింపు లభిస్తుంది.

**ఫ్యామిలీ డిస్కౌంట్ :**

ఒకరి కంటే ఎక్కువ మంది సభ్యులు పాలసీ తీసుకుంటే మొత్తం ప్రీమియంలో 10% డిస్కౌంట్ లభిస్తుంది.

**ముఖ్య మినహాయింపులు :**

★ పాలసీ తీసుకోవడానికి ముందు నుంచీ ఉన్న వ్యాధులు.

★ పాలసీ తీసుకున్న మొదటి సంవత్సరంలో మొదటి 30 రోజులలో సంక్రమించిన జబ్బులకయ్యే ఖర్చు.

★ రోగ చికిత్సకు సంబంధంలేని పరీక్షలకు, మందులకు అయ్యే ఖర్చులను, జబ్బు లేకపోయినా ముందు జాగ్రత్తకోసం చేయించుకునే ఆరోగ్య తనిఖీ (జనరల్ హెల్త్ చెకప్) ఖర్చులు.

★ కళ్లజోళ్లు, కాంటాక్ట్ లెన్సులు, హియరింగ్‌ఎయిడ్‌ల ఖర్చు.

★ ఎయిడ్స్

★ వ్యాధికి సంబంధంలేని ఆసుపత్రి మందులఖర్చు మరియు వ్యాది చికిత్సతో సంబంధంలేని విటమిన్‌లు, టానిక్‌ల కయ్యే ఖర్చులు.

★ పాలసీ తీసుకున్న మొదటి సంవత్సరం క్యాటరాక్ట్, ప్రోస్టేటు గ్రంధివాపు, గర్భసంచి తొలగింపు, హెర్నియా, వరిబీజం, ఫిస్టులా, సైనసైటిస్ వంటి వ్యాదుల కయ్యే ఖర్చులను పాలసీ చెల్లించదు. అయితే క్రమం తప్పకుండా రెన్యువల్ చేసిన పక్షంలో ఈ వ్యాధులకు కూడా బీమా సౌకర్యం ఉంటుంది.